# డైలీ రిపోర్ట్

DAILY REPORT

శుక్రవారం 02, ఆగస్టు 2024

తెలుగు దినపత్రిక



**సమస్య ఏదైనా**

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిభయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707




## కొత్త రేషన్ కార్డులకు

# గ్రీన్ సిగ్నల్..!

- తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం
- ఆ ఇద్దరికి డీఎస్పీ ఉద్యోగాలు
- ధరణి కాదు..భూమాత
- వయనాడ్ బాధితులకు ఆర్థికసాయం
- గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం

**హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న అంశాలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధి విధానాలపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకువస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ అయ్యింది. సుమారు గంటన్నర పాటు తెలంగాణ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో అనేక కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఇందులో భాగంగా.. అసెంబ్లీలో ప్రవేశ పెట్టాల్సిన పలు బిల్లులపై మంత్రివర్గం చర్చించింది.



6 గ్యారంటీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలకు తెల్లరేషన్ కార్డునే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి విపరీత డిమాండ్ ఏర్పడింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో 2 రోజుల క్రితం ప్రకటించారు. ఈ మేరకు రేషన్ కార్డుల జారీకి అర్హతలు, విధి విధానాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. ఈ మేరకు విధివిధానాల ఖరారుకు కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటుకు ఆమోదముంద్ర వేసింది కేబినెట్. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే, స్కిల్ యూనివర్సిటీ, రేషన్ కార్డులు, జాబ్ క్యాలెండర్, రైతు భరోసా విధివిధానాలపై చర్చించింది. పంచాయతీరాజ్ చట్ట సవరణ, పరిధిలోని పంచాయతీలను కార్పొరేషన్లలో విలీనం చేయడంపై చర్చించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉంటారు. ఇక.. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయంతోపాటు గ్రూప్-1 ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. ఇక ధరణి స్థానంలో కొత్తగా భూమాత పేరుతో సేవలు అందుబాటులోకి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అలాగే గౌరవెల్లి ప్రాజెక్టు రూ.437 కోట్లను కేటాయిస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇంకా జాబ్ కేలండర్ ను సైతం ఆమోదించింది. ప్రకృతి విపత్తుతో విలవిలలాడిన వాయనాడ్ ప్రాంతానికి అండగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది. మృతులకు సంతాపం తెలిపిన తెలంగాణ కేబినెట్, అక్కడి బాధితులకు సాయం చేయాలని నిర్ణయించింది.

**తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయాలు.. జాబ్ క్యాలెండర్‌కు ఆమోదం..!**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్ లో సమావేశమైన కేబినెట్.. ధరణి పోర్టల్ మార్పుతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ భేటీకి

మిగతా 2లో

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం ఉంటుందన్న సుప్రీంకోర్టు
- విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఉపవర్గీకరణ సమంజసమేనని వెల్లడి
- 6:1 మెజారిటీతో ఉపవర్గీకరణకు మద్దతు పలికిన సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం
- వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది



**ఢిల్లీ:** ఎస్సీ, ఎస్టీ కులాల రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందంటూ తన తీర్పులో స్పష్టం చేసింది. విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ సమంజసమేనని ఉద్ఘాటించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదంటూ 2004లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం నేడు పక్కనబెట్టింది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఉపవర్గీకరణ చేయకూడదంటూ ఇచ్చిన నాటి తీర్పును కొట్టివేసింది. ఈ మేరకు సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 6:1 మెజారిటీతో తీర్పు వెలువరించింది. ఈ బెంచ్ లో, ఉపవర్గీకరణ సాధ్యం కాదంటూ ఒక్క జస్టిస్ బేలా త్రివేది మాత్రమే అభ్యంతరం తెలిపారు. ఉపవర్గీకరణకు సీజేఐ చంద్రచూడ్ తో పాటు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సతీశ్ చంద్ర, జస్టిస్ మనోజ్ మిశ్రా అనుకూలంగా తీర్పు ఇచ్చారు. సుప్రీం తీర్పును అనుసరించి రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై రాష్ట్రాలు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. ఆ మార్గదర్శకాలు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని నిర్దేశించింది. ఎస్సీల మూడు దశాబ్దాల పోరాటానికి

మిగతా 2లో

## 7 రాష్ట్రాలలో

# వర్ష బీభత్సం..

- 32 మంది మృతి, 50మంది గల్లంతు
- వయనాడ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- 1000 మందిని రక్షించిన సైన్యం



**న్యూఢిల్లీ:** దేశంలోని అనేక రాష్ట్రాలలో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. ఏడు రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాలు 32 మందిని బలిగొనగా అనేక మంది వరదల్లో గల్లంతయ్యారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో కురిసిన కుంభవృష్టికి 14 మంది మరణించగా 50 మందికి పైగా గల్లంతయ్యారు. ఉత్తరాఖండ్‌లో 10 మంది మృతి చెందగా హిమాచల్ ప్రదేశ్‌లో నలుగురు మరణించారు. ఢిల్లీలో ఐదుగురు, ఉత్తర్ ప్రదేశ్‌లోని గ్రేటర్ నాయిడాలో ఇద్దరు, హర్యానాలోని గురుగ్రామ్‌లో ముగ్గురు, రాజస్థాన్‌లోని జైపూర్‌లో ముగ్గురు, బీహార్‌లో ఐదుగురు వర్షాల కారణంగా ఏర్పడిన విపత్తులలో మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కురిసి వరదలు ముంచెత్తడంతో 40 మంది గల్లంతయ్యారు.

ఉత్తరాఖండ్‌లో కూడా పలువురు గల్లంతైనట్లు సమాచారం. దీంతో ఈ వర్షాకాలంలో ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 283కి చేరుకుంది. కేరళలోని వయనాడ్‌లో ఇటీవల కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలలో 256 మంది మరణించారు. వయనాడ్‌లోని మేప్పడి సమీపంలోగల కొండ ప్రాంతాలలో మంగళవారం భారీ వర్షాల కారణంగా మూడు చోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి.

గురువారం కూడా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతుండగా వందలాది మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరావడం లేదు. భారతీయ సైన్యం దాదాపు 1,000 మందిని రక్షించగా ఇంకా 220 మంది ఆచూకీ తెలియరాలేదు. బాధితులను

మిగతా 2లో

## ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది:

# సుప్రీంకోర్టు తీర్పుపై మంద కృష్ణ

- సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం!
- గత ధర్మాసనం తీర్పు తోసివేత
- ఉపకులాలు ఒకే సమూహం కాదు
- సుప్రీం కోర్టు సంచలన తీర్పు
- కేసు ఒకటే, తీర్పులు ఆరు..
- నిర్ణయం మాత్రం ఏకాభిప్రాయం
- 6 : 1 నిష్పత్తిలో జడ్జీల నిర్ణయం
- 30 ఏళ్ల పోరాట ఫలితం
- చంద్రబాబు, మోదీకి కృతజ్ఞతలు
- మంద కృష్ణ మాదిగ భావోద్వేగం



**న్యూఢిల్లీ :** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను రాష్ట్రాలు విభజించవచ్చని గురువారం కీలక తీర్పునిచ్చింది. ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనంలో జస్టిస్ బేలా త్రివేది మాత్రమే విభేదించగా మిగిలిన ఆరుగురు ఉపవర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల్లో ఉప కులాలను 'హెూమోజీనస్ క్లాస్' (ఒకే సమూహంగా భావించలేమని) కాదని, వారి జనాభా గణాంకాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల వంటి డేటా ఆధారంగా రాష్ట్రాలు వర్గీకరించవచ్చని జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో పేర్కొన్నారు. కేసు ఒకటి.. ఆరు తీర్పులు, నిర్ణయమూ ఒకటే జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ బీఆర్ గవై, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రా సభ్యులుగా ఉన్నారు. వీరు ఈ కేసులో ఆరు తీర్పులను విడివిడిగా ఇచ్చారు. ఉప వర్గీకరణకు అనుకూలంగా జస్టిస్ మిశ్రాకు, తనకు కలిపి సీజేఐ ఒక తీర్పు రాశారు. మిగిలిన నలుగురు ఇదే వైఖరితో నాలుగు తీర్పులు విడివిడిగా ఇచ్చారు. వీరిలో ఒకరైన జస్టిస్ బీఆర్ గవై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీ లేయర్‌ను గుర్తించి, వారిని రిజర్వేషన్ పరిధి నుంచి తప్పించాలని సూచించారు. జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఉపవర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. మెజారిటీ తీర్పుతో తాను విభేదిస్తున్నానని, రాజ్యాంగంలోని 341వ అధికరణ కింద నోటిఫై చేసిన ఎస్సీ జాబితాను మార్చే అధికారం రాష్ట్రాలకు లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు తెలిపింది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. అప్పుడే ప్రభుత్వాలు సరైన పథకాలు రూపొందించగలవని తెలిపింది. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే కల ఉపవర్గీకరణతో

మిగతా 2లో

## నా తండ్రి చనిపోయినప్పుడు ఎంత బాధపడ్డానో

# ఇప్పుడూ అలాగే ఉంది



**వయనాడ్:** వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిన ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి చనిపోయినప్పుడు ఎంతగా బాధపడ్డానో ఇప్పుడు అంత బాధపడుతున్నానన్నారు. బాధితుల కు అండగా ఉండేందుకే ఇక్కడకు వచ్చామన్నారు. తానొక్కడినే కాదని... ఈ విషాదాన్ని చూసి ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు. ఇది హృదయాన్ని కదిలిస్తోందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకే

మిగతా 2లో

- వాయనాడ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ
- ఈ విషాదాన్ని చూసి ప్రతిఒక్కరూ బాధపడుతున్నారని వ్యాఖ్య
- ఇక్కడి పరిస్థితులను పరిశీలించేందుకే వచ్చానన్న రాహుల్ గాంధీ

# జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం : పొంగులేటి



**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్ట మైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెం డర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి

మిగతా 2లో

# నాలుగో నగరాన్ని నిర్మించి తీరుతాం

**- సిఎం రేవంత్ రెడ్డి**




# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత కేటీఆర్, హరీశ్ రావుల అరెస్ట్

- కేటీఆర్‌ని ఎత్తుకొని తీసుకెళ్లిన పోలీసులు..



# జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం : పొంగులేటి

పొంగులేటి మీడియాతో మాట్లాడారు.కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు.క్రీడాకారులు ఈషా సింగ్, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నిఖత్ జరీన్‌కు, సిరాజ్‌కు గ్రూప్ -1 స్థాయి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్‌కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినేట్ తీర్మానించింది. ఇటీవల విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినేట్ చర్చించింది. తిరిగి ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగించింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది: సుప్రీంకోర్టు తీర్పుపై మంద కృష్ణ

సాకారం అవుతుందని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. రిజర్వేషన్లు తీసుకురావడం వెనుకున్న లక్ష్యం చేరుకోవాలంటే కోటా హేతుబద్ధీకరణ చాలా ముఖ్యమని వివరించారు.వాల్మీకిలు, మఝాబీ సిక్కులకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పంజాబ్ ప్రభుత్వం తెచ్చిన నిబంధనను 2010 లో పంజాబ్, హరియాణా హైకోర్టు కొట్టివేసింది. అయితే ఈ తీర్పును సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఎస్సీ కోటాలో ఉప వర్గీకరణలు రాజ్యాంగంలోని 14వ అధికరణకు విరుద్ధమని 2004లో 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును ఆధారంగా చేసుకుని పంజాబ్ సర్కారు నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అయితే, హైకోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 2011లో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

2020లో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టింది. దీనిపై పునఃసమీక్ష కోసం ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి కేసును బదిలీ చేసింది. ఇప్పుడు ఉపవర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేస్తూ సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం నిర్ణయించింది. పంజాబ్ ప్రభుత్వం ఇప్పటికే ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పంజాబ్ గవర్నమెంట్ వేసిన పిటిషన్‌ను ప్రధాన పిటిషన్‌గా స్వీకరిస్తూ సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా దాఖలైన పలు పిటిషన్లను కూడా విచారించింది. అయితే.. వర్గీకరణపై దాఖలైన అన్ని పిటిషన్లను పంజాబ్ పిటిషన్‌కు న్యాయస్థానం జత చేసి విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లలో ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణకు రాష్ట్ర మంత్రి దామోదర రాజ నరసింహ హాజరయ్యారు. విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని ప్రశ్నలను సంధించింది. అసమానతలను తొలగింపునకు ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. వర్గీకరణకు రాష్ట్ర శాసనసభలు సిద్ధంగా ఉన్నాయా అంటూ వివరణ కోరింది. ఈ కేసు విచారణలో భాగంగా అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను రాజ్యాంగ ధర్మాసనం తెలుసుకోనుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. 2004లో చంద్రబాబు సర్కారు కల్పించిన వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. అయితే వర్గీకరణకు రాజ్యాంగ సవరణ చేయాలని ఉషా మెహ్రా కమిషన్ స్పష్టం చేసింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను ఇచ్చింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులను ఇచ్చింది. ఈ కమిటీలో కేంద్ర హోంశాఖ, గిరిజన, న్యాయశాఖ, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులు ఉన్నారు. ఈ విషయాలను అన్నింటిని పరిగణలోకి తీసుకున్న సీజేఐ నేతృత్వంలోని ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం విచారణను చేపట్టి ఎస్సీ వర్గీకరణపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చారు.సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ఎదుటే ఆయన కంటతడి పెట్టుకున్నారు. 'మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించింది. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకున్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు. వర్గీకరణ చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నాం. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుంది. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలి' అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మందకృష్ణ మాదిగ కోరారు. వర్గీకరణకు జనాభా లెక్కలతో పనిలేదని మరోసారి గుర్తు చేశారు. త్వరలో విజయోత్సవ సభ నిర్వహిస్తాం అని మందా కృష్ణ మాదిగ అన్నారు.

# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత
# కేటీఆర్, హరీష్ రావుల అరెస్ట్

**హైదరాబాద్:** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన చేపట్టారు. ఎమ్మెల్యేలను బయటకు తీసుకొచ్చారు మార్షల్స్. అసెంబ్లీలో ఆవరణలో కూడా నిరసన చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేశారు పోలీసులు. హరీష్‌రావు, కేటీఆర్‌లను వ్యాన్ లో తీసుకెళ్లారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే పట్ల సీఎం అనుచిత వ్యాఖ్యలు చేశారని ఉదయం నుంచి అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన చేశారు. సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు ఎమ్మెల్యేలు.

అసెంబ్లీలో సీఎం చాంబర్ ఎదుట నిరసనకు దిగారు. క్షమాపణ చెప్పేవరకూ కదిలేది లేదని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. మార్షల్ సాయంతో ఎమ్మెల్యేలను బయటకు తరలించారు పోలీసులు. అసెంబ్లీ నుంచి తెలంగాణ భవనకు వారిని తరలించారు పోలీసులు.

## నా తండ్రి చనిపోయినప్పుడు ఎంత బాధపడ్డానో
# ఇప్పుడూ అలాగే ఉంది

తాను వచ్చానన్నారు. చాలామంది కుటుంబ సభ్యులను కోల్పోయారు... ఇళ్లనూ పొగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. తమవంతు సాయం కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సాయం చేస్తున్న డాక్టర్లు, నర్సులు, వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడి పరిస్థితి చూస్తుంటే తనకు నోట మాట రావడం లేదని ప్రియాంకగాంధీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇలాంటి విషాదమే చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది సమయం కాదన్నారు. వయనాడ్‌ను అతలాకుతలం చేసిన కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలను జాతీయ విపత్తుగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఘోర దుర్ఘటనలో కుటుంబ సభ్యులను, ఇళ్లను కోల్పోయిన వారి ఆవేదన వర్ణనాతీతమని ఆయన అన్నారు. గురువారం తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రతో కలసి ఆయన వయనాడ్‌లోని ప్రకృతి బీభత్సానికి గురైన ప్రాంతాలను సందర్శించారు. ఇది వయనాడ్‌కు, కేరళకు, యావద్ దేశానికే ఘోర దుర్ఘటనని ఆయన పేర్కొన్నారు.

తన దృష్టిలో ఇది జాతీయ విపత్తని, అయితే ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలని విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. వయనాడ్‌లోని చూల్‌మల ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఇక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసేందుకే తాము వచ్చామని, ప్రజలు తమ కుటుంబ సభ్యులను, ఇళ్లను కోల్పోవడం చాలా విచారకరమని రాహుల్ అన్నారు. బాధితులను ఎలా ఓదార్చాలో తనకు అర్థం కావడం లేదని, ఈ పరిస్థితిలో వారిని పలకరించడం కూడా చాలా కష్టమని ఆయన తెలిపారు. ఇది తనకు అత్యంత కష్టమైన రోజని, ఈ విపత్తు నుంచి ప్రాణాలతో బయటపడినవారిని ఆదుకోవడానికి తన వంతు కృషి తాను చేస్తున్నానని ఆయన తెలిపారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలకు వచ్చిన కష్టం ఎవరూ ఊహించనిదని అన్నారు. వారిని ఆదుకుని వారికి అండగా నలిబడడేందుకు ప్రయత్నిస్తున్నామని ఆమె చెప్పారు.

మేప్పాడిలోని ఆసుపత్రిని, కమ్యూనిటీ హెల్త్ సెంర్‌ను, రెండు సహాయ శిబిరాలను రాహుల్, ప్రియాంక సందర్శించారు. ఈ కష్టకాలంలో వయనాడ్ ప్రజలకు అండగా తాను, ప్రియాంక నిలబడతామని, సహయ, రక్షణ, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నామని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందచేస్తున్నామని రాహుల్ తెలిపారు. బాధితులకు అండగా యుడిఎఫ్ నిలబడుతుందని ఆయన చెప్పారు. వరుసగా జరుగుతున్న కొండ చరియలు విరిగిపడిన ఘటనలు, ప్రకృతి విపత్తులు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని, ఇందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తక్షణ అవసరమని ఎక్స్ పోస్టులో రాహుల్ పేర్కొన్నారు. చూరల్‌మలను చేరుకున్న అనంతరం రాహుల్, ప్రియాంక రెయిన్‌కోట్లు ధరించి తాత్కాలికంగా నిర్మించిన చెక్క వంతెనపై నుంచి నడిచి కొత్తగా నిర్మిస్తున్న బెయిలీ వంతెనను తిలకించారు. బురదతో నిండిపోయిన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మేప్పాడిలోని డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజ్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి అక్కడ రిశీతల పేటికలలో భద్రపరిచిన మృతదేహాలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట అళప్పుళ ఎంపి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. 2019లో వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన రాహుల్ 2024 ఎన్నికలలో కూడా ఇక్కడి నుంచి గెలుపొందారు. అయితే రెండు స్థానాలలో పోటీ చేసిన రాహుల్ రాయ్‌బరేలి స్థానాన్ని ఉంచుకుని వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు.

## 7 రాష్ట్రాలలో
# వర్ష బీభత్సం..

తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శిబిరాలకు తరలించామని, సాధ్యమైనంత త్వరలో పునరావాస చర్యలు చేపడతామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు.అనంతరం మేప్పడి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. అక్కడి నుంచి డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజ్‌ను, రెండు సహాయ శిబిరాలను వారిద్దరూ సందర్శించి బాధితులను పరామర్శించారు.

వారి వెంట ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, అళప్పుళ ఎంపి కెసి వేణుగోపాల్ ఉన్నారు. ఉదయం 9.30 గంటలకు కన్నూర్ విమానాశ్రయంలో దిగిన రాహుల్, ప్రియాంక అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వయనాడ్ చేరుకున్నారు.

## నాలుగో నగరాన్ని
# నిర్మించి తీరుతాం

**హైదరాబాద్ :** సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు ధీటుగా ఆధునిక మౌలిక సదుపాయాలతో అత్యాధునికంగా నాలుగో నగరాన్ని నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు చెప్పారు. ముచ్చర్ల ప్రాంతంలో హెల్త్ టూరిజం హబ్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ హబ్ వంటివాటిని అభివృద్ధి చేయడం, పక్కనే ఆమన్‌గల్ అర్బన్ అడవుల్లో నైట్ సఫారీ పెట్టడం వంటి వాటితో మొత్తంగా ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని వివరించారు. కందుకూరు మీర్‌ఖాన్‌పేట్ వద్ద నెట్‌జీరో సిటీలో ప్రతిపాదిత స్కిల్ యూనివర్సిటీతో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్‌లకు ముఖ్యమంత్రి ఏకకాలంలో శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ నాలుగో నగర నిర్మాణం కోసం చేపట్టే కార్యక్రమాలు, దాని ప్రాముఖ్యతను వివరించారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్. స్కిల్ వర్సిటీలో 17 కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

ఈ ఏడాది మాత్రం 6 కోర్సులను ప్రారంభిస్తామన్నారు. ఏడాదికి యావరేజ్ ఫీజు 50 వేలుగా ఉంటుందన్నారు సీఎం రేవంత్.రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ స్కిల్ యూనివర్సిటీ కోసం 57 ఎకరాల స్థలం కేటాయించారు. 100 కోట్ల నిధులను విడుదల చేశారు. వచ్చే ఏడాది నుంచి ఇక్కడ అడ్మిషన్స్ ప్రారంభించనున్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో స్కిల్ వర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. మహాత్మగాంధీ స్ఫూర్తిగా.. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్కిల్ వర్సిటీలో మొత్తం 17 కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ ఏడాది 6 కోర్సులు ప్రారంభిస్తామన్నారు.

ఏడాదికి యావరేజ్ ఫీజు రూ.50 వేలుగా ఉంటుందన్నారు సీఎం రేవంత్.తెలంగాణ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తుందన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. స్కిల్ యూనివర్శిటీ కోసం శాశ్వత క్యాంపస్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

యువతకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందరి సలహాలు, సూచనలు తీసుకున్నామన్నారు. అందరికి మేలు జరిగేలా స్కిల్ యూనివర్సిటీ ఉంటుందని వివరించారు. కొంతమంది వ్యక్తుల కోసమే ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చారని విమర్శించారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై
# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

తెరపడింది. చివరకు సుప్రీంకోర్టు తీర్పుతో సంబరాలు అంబరాన్నంటాయి. కాగా2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 మంది కాగా, మాలలు 55,70,244 మంది. అంటే మాదిగల జనాభా మాలలకన్నా దాదాపు 11.3 లక్షలు ఎక్కువన్నమాట. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకూ ఉండొచ్చనేది ఓ అంచనా. మిగతా 57 కులాల్లో పెద్ద సంఖ్య రెల్లి కులానిది. వీరు మూడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా ఉంటారు. అయితే, ఈ కులాలన్నీ కూడా ఊరవతల వెలివాడల్లో నివసించినవి. అప్పటి సమాజంలో దారుణమైన అణచివేతను, అంటరానితనాన్ని, వివక్షను ఎదుర్కొన్నాయి. ఎస్సీల్లో కూడా ఎక్కువ, తక్కువలున్నాయి. ఉదాహరణకు, మాదిగల్ని మాలలు తక్కువగా చూస్తారు. కాగా.. ఎస్సీ జనాభాలో మాలల కన్న మాదిగలు అధికంగా ఉండడంతో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు.. విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో వీరికి అన్యాయం జరుగుతుందని అప్పట్లో కొందరు మేధావులు తెలుసుకున్నారు. మాదిగల జనాభా అధికంగా ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాత్రం వెనకబడి ఉన్నారని అభిప్రాయపడ్డారు. 70 శాతం ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాలు 10 శాతం రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతుంటే, 30 శాతం ఉన్న మాలలకు 90 శాతం అందుతున్నాయని వారి అభిప్రాయం.

**1994లో ఉద్యమం..** అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పట్లో చాలా ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. అందులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రధానమైనది. మంద కృష్ణ మాదిగ దీనిని స్థాపించారు. ఈ ఉద్యమాన్ని ఆయన 1994లో మొదలు పెట్టి మాదిగల హక్కుల కోసం పోరాటానికి నాంది పలికారు. పాదయాత్ర చేస్తూ విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల్లో మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందేనంటూ మాదిగలను చైతన్య పరిచారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ కులాలను A,B,C,D గ్రూపులుగా విభజించి ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఉన్న రిజర్వేషన్ కోటాను పెంచాలనే డిమాండ్ చేశారు. బీసీల్లో ఉన్న ఏబీసీడీ వర్గీకరణ మాదిరిగానే ఎస్సీ కులాలను కూడా A,B,C,D గ్రూపులుగా వర్గీకరించి అన్ని రకాలుగా నష్టపోతున్న మాదిగలకు న్యాయం చేయాలని మంద కృష్ణ మాదిగా కోరారు. ఆయన ఈ ఒక్క ఉద్యమంతోనే సరిపెట్టలేదు. 1972 నుంచి మొదలుకుని మారిన ప్రతీ ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాదిగ జాతి నష్టపోతున్న తీరును స్పష్టంగా అర్థమయ్యేలా వివరించి ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారు. కానీ, ఏ ముఖ్యమంత్రి కూడా ఈ అంశంపై ముందడుగు వేయడానికి ప్రయత్నాలు చేసింది లేదు. 2000-2004 వరకు అప్పటి చంద్రబాబు సర్కార్ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ ను అమలు చేసింది. అయితే మాలమహానాడు వర్గీకరణను వ్యతిరేకించింది.. హైకోర్టులో న్యాయపోరాటం చేసింది. హైకోర్టు వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. దాంతో 2004 లో అనాటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ అనంతరం వర్గీకరణను వ్యతిరేకించింది. వివక్ష, వెనుక బడిన వాళ్లందరిని ఒకే కేటగిరిలో ఉంచాలని ఆదేశాలిస్తూ.. హైకోర్టును తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ కోసం పోరాటాలు ప్రజా ఉద్యమాలుగానూ, రాజకీయ ఉద్యమాలుగానూ జరుగుతూనే ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై నేడు సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. వర్గీకరణ తప్పనిసరి అని, ఆ అంశంపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అనివార్యమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తుది తీర్పును వెల్లడించింది. ఏళ్ల నిరీక్షణకు తెరపడింది.

# ఉత్తరాఖండ్‌లో భారీ వర్షానికి 12 మంది బలి



రాత్రి కురిసిన భారీ వర్షానికి 20-25 మీటర్ల మేర నడవ కొట్టుకుపోవడంతో కేదార్‌నాథ్‌కు వెళ్లే దారిలో మొత్తం 450 మంది యాత్రికులు భీంబాలి దాటి గౌరీకుండ్-కేదార్‌నాథ్ ట్రెక్ మార్గంలో చిక్కుకుపోయారు. ఉత్తరాఖండ్‌లోని వివిధ ప్రాంతాల్లో రాత్రిపూట కురిసిన భారీ వర్షాల కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో సహా 12 మంది మరణించారు , ఆరుగురు గాయపడ్డారు, ఇందుకు ఇళ్లు కూలిపోవడం, వరదలు , అనేక నదుల నీటి మట్టాలు పెరగడం వంటి అనేక సంఘటనలు ప్రేరేపించాయని అధికారులు గురువారం వెల్లడించారు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్షాలు పడలేదు. హరిద్వార్ జిల్లాలో ఆరుగురు, టెహ్రీలో ముగ్గురు, డెహ్రాడూన్ లో ఇద్దరు, చమోలీలో ఒకరు మరణించారు. హల్ద్వానీ , చమోలీలో ఒక్కొక్కరు ఇంకా కనిపించకుండా పోయారని ఇక్కడి డిజాస్టర్ కంట్రోల్ రూమ్ తెలిపింది. ఇదిలావుండగా డెహ్రాడూన్‌లోని రాయ్‌పూర్ ప్రాంతంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సమీపంలో పొంగిపొర్లుతున్న సీజనల్ కెనాల్‌లో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని డెహ్రాడూన్ ఎస్ఎస్‌పి అజయ్ సింగ్ తెలిపారు.ఇదిలావుండగా భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు 'రెడ్ అలెర్ట్' ప్రకటించింది. భారీ వర్షాలకు, వరదలకు ఆస్కారం ఉందని తెలిపింది.

# కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్..!

సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్ లో సమావేశమైన కేబినెట్.. ధరణి పోర్టల్ మార్పుతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ భేటీకి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కేరళలో వయనాడ్ లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చింది. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్ ను కేబినేట్ ఆమోదించింది. అసెంబ్లీలో చర్చకు పెడుతుంది.రేషన్ కార్డుల జారీతోపాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్ తో హెల్త్ కార్డులను జారీ చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవిన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.క్రీడాకారులు ఈషా సింగ్, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ కు హైదరాబాద్ లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నిఖత్ జరీన్‌కు, సిరాజ్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్ కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినేట్ తీర్మానించింది. అలాగే, విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ పి.మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది.ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినేట్ చర్చించింది. తిరిగి ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను మరోసారి ఖరారు చేసింది కేబినెట్. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీ ఖాన్ పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది.నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు అధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగించింది.మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్ పేట చెర్వు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్ లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెర్వులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించారు.

కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించిన కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు అంశాలకు సంబంధించి కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.ధరణి పోర్టల్ ను భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే పైలట్ ప్రాజెక్ట్ కింద సాగర్ లోని ఓ మండలం ఎంపికకు నిర్ణయం తీసుకుంది. వయనాడ్ మృతులకు తెలంగాణ కేబినెట్ సంతాపం తెలిపింది. వయనాడ్ బాధితులకు ఆర్థికసాయం చేయాలని నిర్ణయించింది. అలాగే సిరాజ్, నిఖత్ జరీన్ లకు డీఎస్పీ ఉద్యోగాలిస్తూ నిర్ణయం తీసుకుంది. గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.437కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

**రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేశారు: రేవంత్**

దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు హైటెక్‌సిటీలో ఐటికి పునాది రాయి వేశారని గుర్తు చేశారు. స్కిల్ వర్సిటీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. హైదరాబాద్‌లో ఐటిరంగ నిపుణుల తయారీకి కాంగ్రెస్ కృషి చేసిందని, కాంగ్రెస్ వేసిన పునాదిరాయితో హైదరాబాద్‌లో ఐటి రంగం వేళ్లూనుకుందని, ప్రపంచంలో భారత ఐటి నిపుణుల్లో ఐదుగురు భారతీయులు ఉన్నారని, అందులో ఒకరు తెలుగు వారు ఉన్నారని కొనియాడారు. విద్య, నీటిపారుదలకు దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రాధాన్యత ఇచ్చారని, మారుమూల ప్రాంతాల్లో విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశారని, ప్రతి పేదవాడికి విద్య అందాలన్న లక్షంతో రిజర్వేషన్లు తీసుకొచ్చామని, రెసిడెన్షియల్ స్కూళ్ల ద్వారా పేదలకు విద్యను అందుబాటులోకి తెచ్చామని ఆయన తెలియజేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నెహ్రూ పునాది వేశారని, ఎస్‌సి, ఎస్‌టిలకు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఉపాకల వేతనాలు అందించారని ప్రశంసించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పారని, ఎస్‌సి, ఎస్‌టిలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని మెచ్చుకున్నారు.

రైల్వే వ్యవస్థ, ఎల్ఐసి, రక్షణ రంగం, విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించారని రేవంత్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ రాజకీయ పాచికతో సభను స్తంభింపజేయడం సరికాదని, అక్కలను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ రాజకీయ చేస్తుందని మండిపడ్డారు. ఎంఎల్ఎలు సబితా ఇంద్రారెడ్డి, సునీత మహేంద్రారెడ్డిని సొంత అక్కలుగానే భావించానని, ఒక అక్క తనని నడిబజారులో వదిలేసినా ఏం అనలేదని, ఇంకొక అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్తె తనపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారని, ఇప్పటికీ ఈ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని రేవంత్ రెడ్డి వివరణ ఇచ్చారు.

# ఎసిడిటీ?




**క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు.ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి.వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి.**



తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్.నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.

### ఛాతీలో మంట..

ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవన శైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.



### నిర్ధారణ పరీక్షలు

..పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

### తీవ్రతను బట్టి

అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది. ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# మునగతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేసే మునగ ఎంతో మేలు చేకూరుస్తుంది. మునగలో ఫైబర్‌తో పాటు ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మునగాకులో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్ల కారణంగా శరీరంలో వాపు ప్రక్రియను ఇది నివారిస్తుంది. మునగ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను చక్కగా నియంత్రిస్తుంది.మునగ కాయలతో పాటు మునగాకులో ఆరెంజ్ కంటే ఏడు రెట్లు అధికంగా విటమిన్ సీ ఉంటుంది. అరటిపండులో ఉన్న పొటాషియం కంటే 15 రెట్లు అధిక పొటాషియం ఉంటుంది. ఇక మునగతో 300కు పైగా వ్యాధులకు చికిత్స అందించవచ్చని నిపుణులు చెబుతుంటారు. ఆస్త్మా, ఆర్థరైటిస్, డయాబెటిక్ రోగులకు చికిత్సలో మునగను విశేషంగా వాడుతుంటారు. మునగాకులు ఒబెసిటీని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో తోడ్పడతాయి. మునగలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉండటంతో ఎముకల పుష్టికి ఇది మేలు చేస్తుంది. మునగలో ఎన్నో విటమిన్లు, మినరల్స్‌తో పాటు కడుపుబ్బరం వంటి జీర్ణాశయ సమస్యలనూ నివారించే ఔషధ గుణాలున్నాయి.

# అద్భుత ఫిజిక్ మీ సొంతం కావాలంటే..!

**బరువు తగ్గడం అనేది ఎంతో సంక్లిష్టమైన టాస్క్ అని చెబుతుంటారు. జీవన శైలి, ఆహారం పట్ల ఎంతో జాగ్రత్తగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించినప్పుడే బరువు తగ్గడంలో ఆశించిన ఫలితాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు ఎన్నో చిట్కాలు, పద్ధతులు అందుబాటులో ఉన్నా వ్యక్తులను బట్టి అందుకు అనుగుణమైన ప్రత్యేక ఫార్ములాను అనుసరించడం ద్వారానే వెయిట్ లాస్ లక్ష్యాలను అందుకోగలం.**



కొన్ని జీవనశైలి మార్పులు కొందరికి ఫలితాలనిస్తే అందరికీ అవే ఫలితాలు కనిపించాలని ఆశించలేం. బరువు తగ్గడమనేది ఆరోగ్యకరమైన పద్ధతులతో సధిస్తే అది ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. సమతులాహారంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక బరువును తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనే ఆరాటంలో భోజనం మానివేయడం, భోజనానికి భారీ విరామం ఇవ్వడం వంటివి చేయవద్దని చెబుతున్నారు.నిపుణుల సూచనలు లేకుండా మీరంతట మీరే ఉపవాసంతో గడిపితే జీవక్రియల వేగం మందగించి బరువు తగ్గడం అటుంచి ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక బ్రేక్‌ఫాస్ట్‌లో అధిక ప్రొటీన్‌లు ఉండేటా చూసుకోవడంతో మధుమేహం అదుపులో ఉండటమే కాకుండా, కడుపు నిండిన భావనతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటారు. బరువులు ఎత్తడం ద్వారా కండరాలు బలోపేతమై జీవక్రియల వేగం పెరుగుతుంది. దీంతో ఎక్కువగా తిన్నా శరీరంలో కొవ్వు పేరుకుపోవడం జరగదు. ఇక రోజుకు మూడు లీటర్ల నీరు తాగడం, తగినంత నిద్ర, భోజనం చేసిన తర్వాత కొద్దిసేపు నడవటం వంటివి పాటిస్తే అధిక బరువు సమస్యను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# జపనీయుల డైట్‌తో ఫ్యాటీ లివర్ వ్యాధి నియంత్రణ



అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఆహారంగా జపనీయుల డైట్ (%ఎముశ్రీష్ట ఎఅజూం%) ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పలు వ్యాధుల నియంత్రణతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను జపాన్ డైట్ అందిస్తుందని చెబుతుంటారు. ఈ ఆహారం ద్వారా ప్రజలు ఫ్యాటీ లివర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు పేర్కొంది. పోషకాహార లోపంతో పాటు చురుకైన జీవన శైలి లోపించడంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు ఫ్యాటీ లివర్ డిసీజ్ బారినపడుతున్నారు.

జపనీయుల తరహా ఆహారం తీసుకుంటే సహజసిద్ధంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తాజా కూరగాయలు, పప్పుధాన్యాలతో కూడిన సమతులాహారంతో పాటు తక్కువ మోతాదులో తినడం జపనీయుల డైట్ ప్లాన్‌లో కీలకమని చెబుతున్నారు. తక్కువ మోతాదులో జపనీయులు మైండ్‌ఫుల్ ఈటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వారు తమ కడుపు 80 శాతం నిండగానే ఆహారం తీసుకోవడం నిలిపివేస్తారు. ఈ విధానం ఫ్యాటీ లివర్ డిసీజ్ ముప్పును నియంత్రించడమే కాకుండా అతిగా తినడాన్ని నిరోధిస్తుంది.జపనీయులు అధికంగా కూరగాయలు తీసుకుంటారు. వీటిలో విటమిన్లు, మినరల్స్‌తో పాటు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో లివర్‌లో కొవ్వును నియంత్రిస్తాయి. రైస్, బార్లీ, ఓట్స్ వంటి ధాన్యాలు అధికంగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు కరుగుతుంది. ఇక జపనీయులు ఆరోగ్యానికి మేలు చేసే గ్రీన్‌టీని అధికంగా సేవించడంతో పాటు షుగర్, ప్రాసెస్డ్ ఫుడ్‌ను తక్కువగా తీసుకుంటారు.

# డెనిమ్స్‌లో అగ్గి రాజేసిన ఖుషి కపూర్




'ది ఆర్చీస్' వెబ్ సిరీస్‌తో నటిగా పరిచయం అయింది ఖుషీ కపూర్. ఖుషి ఆరంగేట్రం సమయంలో జాన్వీ కపూర్ బోలెడన్ని సలహాలు ఇచ్చింది. ఖుషి ఇంకా డెబ్యూ నటి. తనను తాను నిరూపించుకుని జాన్వీ తరహాలో ఎదగాల్సి ఉంటుంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ అనిపించుకోవాల్సి ఉంటుంది. అయితే అందుకు ఇంకా చాలా సమయం పడుతుంది. ఇప్పుడు సైఫ్ అలీఖాన్ సరసన ఖుషీ తన రెండో సినిమా చేస్తోంది. ఈలోగానే ఖుషీ కపూర్ స్పీడ్ గురించి చాలా విస్తృతంగా వెబ్ లో చర్చ సాగుతోంది. తన అక్క బాటలోనే ఖుషి కూడా డేటింగ్ లో ఉందని బాలీవుడ్ మీడియాలో ప్రచారమవుతోంది. ప్రస్తుతం ఈ భామ నటుడు వేదంగ్ రైనా తో ప్రేమలో పడిందన్న ఊహాగానాలు సాగుతున్నాయి. ఖుషి వయస్సును బట్టి ప్రేమ, శృంగార సంబంధాలు యువతరంలో ఆసక్తికరంగా మారాయి. జాన్వీ, ఖుషి ఎవరికి వారు తమ బోయ్ ఫ్రెండ్స్ తో చెట్టాపట్టాల్ అంటూ షికార్లు చేయడంపైనా నిరంతరం గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఖుషి కపూర్ ఫ్యాషన్ సెన్స్ గురించి యువతరం నిరంతరం ముచ్చటించుకుంటోంది. తాజాగా ఖుషీ ప్రఖ్యాత లెవీస్ బ్రాండ్ కి చెందిన డెనిమ్ షర్ట్ -జాకెట్ ధరించి కనిపించింది. ఖుషి డెనిమ్స్ లో షో స్టాపర్ గా నిలిచిందంటూ ప్రశంసలు కురుస్తున్నాయి. ఖుషి ఈ లుక్ లో ఎంతో ఆకర్షించింది. తన అందచందాలను డెనిమ్ జీన్స్ తో కవరప్ చేసిన ఖుషి షర్ట్ ని భుజాల మీదుగా ఉంచింది. ప్రస్తుతం ఈ కిల్లింగ్ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఖుషి తదుపరి నాదనియాన్ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా రంగ ప్రవేశం చేస్తున్నాడు.

# యాక్షన్ 'రొమాంటిక్ సాంగ్'లా ఉంది: సమంత

"నేను యాక్షన్ చేస్తానని ఎప్పుడూ ఊహించలేదు. కానీ ఈ రోజు ఇది ఒక పెద్ద విజయం. ఎందుకంటే నేను చివరి క్షణం వరకూ దీన్ని చేయగలనని అనుకోలేదు. అసలు సిటాడెల్‌లో భాగమవుతానని అనుకోలేదు. నిజంగా నన్ను రక్షించినందుకు రాజ్ అండ్ డికెకి కృతజ్ఞురాలిని" అని అన్నారు సమంత రూత్ ప్రభు. సమంత - వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో రాజ్ అండ్ డీకే రూపొందించిన 'సిటాడెల్ : హనీ బన్నీ' త్వరలో ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే టీమ్ ప్రచారంలో జోరు మీద ఉంది.ఈరోజు టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సమంత అద్భుత స్పీచ్ తో ఆకట్టుకుంది. వరుణ్ తో కలిసి పని చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. మేం కలిసి యాక్షన్ చేసినప్పుడు అది ఒక నృత్యంలాగా అనిపించింది. మేము ఈ విషయంపైనా చర్చించాము. చాలా యాక్షన్.. ఒక రొమాంటిక్ పాటలా అనిపించింది" అని సామ్ తెలిపారు. హనీబన్నీ సృష్టికర్తలకు ధన్యవాదాలు తెలపడమే కాకుండా.. ఈ సిరీస్‌లోని భారీ యాక్షన్ సన్నివేశాల కోసం ప్రిపేర్వవ్వడం అంత సులువు కాదని తెలిపింది. నా పాత్రకు తగ్గట్టు శారీరకంగా చాలా ప్రిపరేషన్ చేయాల్సి వచ్చింది. ఆ లుక్ కనిపిస్తోందనే అనుకుంటున్నాను. దీనిపై నేను చాలా గర్వంగా ఉన్నాను. అని సమంత అన్నారు. 'సిటాడెల్: హనీ బన్నీ' 7నవంబర్ 2024న ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. సిటాడెల్ - హనీ బన్నీ ప్రచార కార్యక్రమంలో ఒరిజినల్ లో నటించిన ప్రియాంక చోప్రా పాల్గొంది. సమంత ఈ సమావేశం కోసం సూపర్ ఉమెన్ రేంజ్‌లో విచ్చేసింది.



# రాజాసాబ్.. ఓ సెంటిమెంట్ ఉంది!



డార్లింగ్ ప్రభాస్ ఇప్పుడు టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు హాట్ టాపిక్ గా మారిపోయాడు. మేగ్జిమమ్ మెయిన్ స్ట్రీమ్ నుంచి సోషల్ మీడియా వరకు అంతటా ప్రభాస్ ఇమేజ్ గురించి చర్చ జరుగుతూ ఉంది. కల్కి 2898ఏడీ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న యంగ్ రెబల్ స్టార్ నెక్స్ట్ వరుసగా ఐదు సినిమాలు లైనప్ లో పెట్టాడు. ఇవన్నీ కూడా భారీ బడ్జెట్ తో బియాండ్ ది బౌండరీ అనేలాంటి కథలతోనే తెరకెక్కనున్న మూవీస్ కావడం విశేషం. దర్శకులు కూడా ప్రభాస్ లాంటి స్టార్స్ కారణంగా అవుట్ ఆఫ్ ది బాక్స్ లో కథలు చెప్పాలని అనుకుంటున్నారు. అలాగే అంతకుమించి క్రియేటివ్ ఇమాజినేషన్ తో కథలను డిజైన్ చేస్తున్నారు. దీంతో కొత్తదనం ఉన్న సన్నివేశాలని ప్రేక్షకులు చూడగలుగుతున్నారు. ఇదిలా ఉంటే డార్లింగ్ ప్రభాస్ నుంచి నెక్స్ట్ ది రాజాసాబ్ మూవీ థియేటర్స్ లోకి రానుంది. 2025 ఏప్రిల్ 10న ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు. తాజాగా మూవీ గ్లింప్స్ ని రిలీజ్ చేయగా దానికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ ని రొమాంటిక్ హీరో లుక్ లో ప్రేక్షకులు చూస్తున్నారు. మిస్టర్ పెర్ఫెక్ట్ చిత్రంలో ప్రభాస్ కాస్త రొమాంటిక్ లుక్ లో కనిపించాడు. అలాగే సినిమాలో మంచి ఫన్ కూడా క్రియేట్ చేశాడు. బుజ్జిగాడు, ఏక్ నిరంజన్, డార్లింగ్, మిస్టర్ పెర్ఫెక్ట్ సినిమాలలో ప్రభాస్ మంచి కామెడీ జెనరేట్ చేశారు. తరువాత అతను ఎక్కువ సీరియస్ కథలు చేస్తూ వచ్చాడు. అయితే పాన్ ఇండియా స్టార్ గా ఉన్న ఇప్పుడు ది రాజాసాబ్ సినిమాతో కామెడీ ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సినిమా రిలీజ్ కి మరో ఇంటరెస్టింగ్ సెంటిమెంట్ కూడా కనెక్ట్ అయ్యింది. ప్రభాస్ కెరియర్ లో అత్యధిక సినిమాలు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ అయ్యాయి. పౌర్ణమి, మున్నా, బిల్లా, డార్లింగ్, మిస్టర్ పెర్ఫెక్ట్, బాహుబలి 2.. సినిమాలు ఏప్రిల్ నెలలోనే రిలీజ్ కావడం విశేషం. మున్నా, పౌర్ణమి మాత్రమే కమర్షియల్ గా ఫ్లాప్ అయ్యాయి. మిగిలిన సినిమాలు అన్ని సూపర్ హిట్ గా నిలిచాయి. ది రాజాసాబ్ కూడా ఏప్రిల్ నెలలోనే రిలీజ్ కాబోతోంది. ప్రభాస్ సక్సెస్ సెంటిమెంట్ వర్క్ అవుట్ అయితే ది రాజాసాబ్ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ కావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. పౌర్ణమి, మున్నా కమర్షియల్ ఫెయిల్యూర్ అయిన ఆయన కెరియర్ లో మంచి చిత్రాలలో అవి కూడా ఉంటాయి. ఏ విధంగా చూసుకున్న ఈ సెంటిమెంట్ కరెక్ట్ గా ది రాజాసాబ్ కి మూవీకి కలిసొస్తే ప్రభాస్ ఖాతాలో హ్యాట్రిక్ హిట్ చేరడం ఖాయం అని సినీ విశ్లేషకులు అంటున్నారు.

# జాన్వీ సోలో యుద్ధం.. ఈసారైనా క్లిక్కయ్యేనా..



అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా జాన్వీ కపూర్ బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. మొదటి సినిమా ధఢక్ తో ఈ బ్యూటీ కమర్షియల్ సక్సెస్ అందుకుంది. జాన్వీ కపూర్ గ్రాండ్ ఎంట్రీకి ఈ సినిమా చాలా ఉపయోగపడింది. ఆ తరువాత ఘోస్ట్ స్టోరీస్ అనే ఆంథాలజీలో జాన్వీ కపూర్ నటించింది. అలాగే గుంజన్ సక్సేనా బయోపిక్ లో టైటిల్ రోల్ పోషించింది. ఈ మూవీ డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ అయ్యింది. పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత రోహి, గుడ్ లక్ జెర్రీ, మిలి, బావల్, మిస్టర్ అండ్ మిస్సెస్ మహి సినిమాలు జాన్వీ కపూర్ చేసింది.ఈ సినిమాలు మంచి కంటెంట్ తో వచ్చిన కూడా కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. అందం, అభినయం ఉన్న కూడా బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ ఇమేజ్ మాత్రం జాన్వీ కపూర్ ఇప్పటి వరకు సొంతం చేసుకోలేదు. అయితే అనూహ్యంగా ఎన్టీఆర్ పాన్ ఇండియా మూవీ దేవరతో జాన్వీ కపూర్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ సినిమాపై జాన్వీ కపూర్ చాలా హోప్స్ పెట్టుకుంది. అంతకంటే ముందు జాన్వీ కపూర్ కి బాలీవుడ్ లో కమర్షియల్ సక్సెస్ పడితే మార్కెట్, బ్రాండ్ ఇమేజ్ కూడా పెరుగుతుంది. జాన్వీ ఇమేజ్ పెంచుకోవడానికి ఇప్పుడు మంచి అవకాశం లభించింది. ఆగష్టు 2న జాన్వీ కపూర్ లీడ్ రోల్ లో నటించిన ఉలజ్ మూవీ థియేటర్స్ లోకి వస్తోంది. నిజానికి ఈ సినిమాలో చాలా మంది టాలెంటెడ్ యాక్టర్స్ ఉన్నారు. అయితే జాన్వీ కపూర్ ఇమేజ్ మీదనే మూవీ బిజినెస్ జరిగిందంట. సుధాన్షు సారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది.